

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 17-02-2026 | సంపుటి - 26 | సంచిక -269 | రూ : 4 | పేజీలు: 8







## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- వరి బోనస్ బకాయిలను విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులు విడుదల
- ఇప్పటి వరకు రూ.1,939.58 కోట్ల బోనస్ నిధులు చెల్లింపు

హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం **తరువాయి 2లో**

# కాంగ్రెస్‌దే పైచేయి

- 5 కార్పొరేషన్లు, 81 మున్సిపాల్టీలు 'హస్త'గతం
- బీఆర్ఎస్‌కు 18, ఇండిపెండెంట్లకు 4
- కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ, కరీంనగర్‌లో బీజేపీ



హైదరాబాద్: మున్సిపల్ పాలక మండలి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల్లో సత్తా చాటింది.మొత్తం 116 మున్సిపాల్టీల్లో కోరం లేక 11 మున్సిపాల్టీల్లో ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. మిగిలిన 105 మున్సిపాల్టీల్లో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా హంగ్ ఏర్పడిన మున్సిపాల్టీల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. మొత్తం 36 మున్సిపాల్టీల్లో హంగ్ **తరువాయి 2లో**



## పొల్యూషన్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

- ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమల తరలింపు?
- ప్రస్తుత పారిశ్రామిక వాడల్లో మల్టీయూజ్ జోన్లు
- కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులకు వినియోగం

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాతావరణ కాలుష్యం పెరిగిపోతోంది. నగరంలో పారిశ్రామిక వాడలు కాలుష్యపు జాడలుగా మారాయి. నగరవాసిని కాలుష్య భూతం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు అంతంత మాత్రంగానే ఉండటంతో కాలుష్య కారక పరిశ్రమలను నగర శివారులోకి తరలించాలనే ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. కాలుష్యం వెదజల్లే కంపెనీలను ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లు, 300 డివిజన్లుగా విస్తరించిన విషయం తెలిసిందే. ఓఆర్ఆర్ లోపల **తరువాయి 2లో**

## చట్టసభ గొంతు నొక్కేస్తున్నారు !



- రాహుల్‌పై తీవ్ర ఆరోపణలతో తీర్మానం
- పార్లమెంటరీ కమిటీల ముందుకు రాని కీలక బిల్లులు
- అర్థవంతమైన చర్చ లేకుండానే హడావుడిగా ఆమోదం
- ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్న ప్రిసైడింగ్ అధికారులు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి చర్చలంటే చాలా చాలా ఇష్టం. పరీక్షా పే చర్చ, చారు పే చర్చ, డిన్నర్ పే చర్చ...ఇలాంటివన్నీ ఆయన ఆలోచనల నుంచి పుట్టుకొచ్చినవే. అయితే అవన్నీ చాలా వరకూ **తరువాయి 2లో**

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో షురూ

- ప్రారంభించిన ప్రధాని మోడీ
- పలు స్టార్టప్‌ల స్టాల్స్ సందర్శన
- సదస్సుకు 20 దేశాల అధినేతలు హాజరు

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సదస్సు ఢిల్లీలో మొదలైంది. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. పలు స్టార్టప్‌ల స్టాల్స్‌ను సందర్శించారు. **తరువాయి 2లో**






## రాజస్తాన్‌లో అగ్ని ప్రమాదం

**రసాయన కర్మాగారంలో ఏడుగురు సజీవ దహనం**

జైపూర్ : రాజస్తాన్‌లో రసాయన కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరో ఇద్దరు కార్మికులు యూనిట్ లోపల చిక్కుకున్నట్టు అధికారులు సోమ వారం తెలిపారు. బివాండి జిల్లాలోని కురుక్షేత్రకరోలి పారిశ్రామిక ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఘటన గురించి తెలుసుకున్నారని, వెంటనే సహాయక చర్యలు చేపట్టారని అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సుమితా మిశ్రా తెలిపారు. యూనిట్ లోపల తొమ్మిది మంది చిక్కుకున్నారని, ఇప్పటి వరకు ఏడు మృతదేహాలను బయటకు తీశామని అన్నారు. మిగిలిన ఇద్దరు కార్మికులను రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

## ప్రజలకు చేరువగా ఆరోగ్య సేవలు..



- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలకపాత్ర : బిల్‌గేట్స్
- 'గేట్స్ ఫౌండేషన్‌తో ఏపికి కొత్త దశ : సిఎం
- పంటల పరిశీలన, స్వర్ణాంధ్ర, అమరావతిపై ప్రజంటేషన్లు

అమరాతి : ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలనేదే గేట్స్ ఫౌండేషన్ ఆశయమని చైర్మన్ బిల్‌గేట్స్ అన్నారు. అమరావతి పర్యటనలో భాగంగా సోమవారం ఆయన విజయవాడ చేరుకున్నారు. తొలుత ఎయిర్‌పోర్టులో మంత్రి నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత తదితరులు స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా సచివాలయంలో ఆర్‌టిజిఎస్ కేంద్రానికి చేరుకోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ స్వాగతం పలికారు. అదే సమయంలో అక్కడే ఉన్న మంత్రులను సిఎం పరిచయం **తరువాయి 2లో**

## రాష్ట్రంలో వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక

- కేంద్ర నిధులు రాబట్టేందుకు కార్యాచరణ రూపొందించాలి
- అధికారులకు సీఎస్ ఆదేశం



హైదరాబాద్ : కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధులు మార్చిలోగా **తరువాయి 2లో**

# పొల్యూషన్ ఫ్రీ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోజు రోజుకూ వాతావరణ కాలుష్యం పెరిగిపోతోంది. నగరంలో పారిశ్రామిక వాడలు కాలుష్యపు జాడలుగా మారాయి. నగరవాసిని కాలుష్య భూతం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు అంతంత మాత్రంగానే ఉండటంతో కాలుష్య కారక పరిశ్రమలను నగర శివారులోకి తరలించాలనే ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. కాలుష్యం వెదజల్లే కంపెనీలను ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లు, 300 డివిజన్లుగా విస్తరించిన విషయం తెలిసిందే. ఓఆర్ఆర్ లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)ను 2047 నాటికి కాలుష్య రహిత నగరంగా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో నగరంలో ఎలక్ట్రిక్ బస్సులను, వాహనాల వినియోగం పెంచడం అందులో భాగమేనని అంటున్నారు. భూగర్భకేబుళ్లు వేయడం, చెరువులను శుభ్రంగా ఉంచడం, కఠినమైన శానిటేషన్, వ్యర్థాల తొలగింపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అదే సందర్భంగా కాలుష్యకారమైన పరిశ్రమలను కూడా బయటకు పంపేందుకు వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా చేపట్టింది.

*** హైదరాబాద్ ఇండస్ట్రియల్ బ్యాంట్రాన్స్ కింద తరలింపు**

మహానగరం పరిధిలో శరవేగంగా అభివద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. అయితే ప్రస్తుతం నగర, శివారు ప్రాంతాల్లో అనేక పారిశ్రామికవాడలు ఉన్నాయి. వాటి నుంచి వస్తున్న కాలుష్యంతో స్థానిక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. గాలి, నీరు, వాతావరణం ఇలా అన్ని కాలుష్యమవుతున్నాయి. రోజురోజుకూ ప్రజల నుంచి కూడా డిమాండ్ పెరుగుతున్న ఈ నేపథ్యంలో నగరంలోని పారిశ్రామిక ప్రాంతాలను ఓఆర్ఆర్ బయటికి తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ బ్యాంట్రాన్స్ కింద సదరు పారిశ్రామికవాడలన్నీ ఓఆర్ఆర్ బయటకు తరలిపోనున్నాయని అధికార వర్గాలు అంటున్నాయి. ఇదంతా ఒకేసారి జరగదు అని, విడతల వారీగా ఉంటుందని, పరిశ్రమలు బయటకు వెళ్లేందుకు వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా పూర్తి చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

*** రెడ్ కేటగిరీ పరిశ్రమలే ఎక్కువ**

నగరంలో దాదాపు 2 వేలకు పైగా రెడ్ కేటగిరీ పరిశ్రమలు ఉన్నట్టు అంచనా. ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమల్లో సుమారు 2,500 వరకు నగర పరిధిలోనే ఉండొచ్చని అంచనా. వీటిల్లో ఇప్పటి వరకు సుమారుగా 40 శాతం కంపెనీలు ఇతర ప్రాంతాలకు తరలించినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. బోలక్‌పూర్‌లోని తోలు పరిశ్రమను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు, ఇనుము, స్టీల్ పరిశ్రమలను వికారాబాద్ జిల్లా రాకంచర్లకు, నూనె తయారీ పరిశ్రమలను సంగారెడ్డి జిల్లాకు తరలించగా.. జహీరాబాద్ సమీపంలో టీజీఐఐసీ మౌలిక వసతులను అభివద్ధి చేసి, పరిశ్రమల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. ఆసక్తి ఉన్న పరిశ్రమలకు ఆయా ప్రాంతాల్లో స్థలాలను కేటాయించారు. అప్పట్లో కొన్ని కారణాల వల్ల వెళ్లలేదు. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కాలుష్య కారక పరిశ్రమల తరలింపు ప్రక్రియ మరోసారి తెరపైకి రావడంతో ఈ అంశాన్ని సర్కార్ సీరియస్‌గా తీసుకుని పరిశ్రమల తరలింపు ప్రక్రియను వేగవంతం చేసింది.

*** పొల్యూషన్ ఫ్రీ సిటీగా నగరం**

పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తే హైదరాబాద్ పొల్యూషన్ ఫ్రీ నగరంగా మారనుంది. ఇప్పటి వరకు పరిశ్రమలు కొనసాగిన ప్రాంతాలను అందమైన కారిడార్లుగా తీర్చిదిద్దనున్నారు. ఇప్పటి వరకు పరిశ్రమలు కొనసాగిన భూముల్లో అందమైన అపార్ట్‌మెంట్స్, ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌లు రానున్నాయి. హోటళ్ల వంటి కమర్షియల్ కాంప్లెక్సులతో పాటు స్కూళ్లు, కాలేజీలు, హాస్పిటళ్లు, రీసెర్చ్ సెంటర్లు వెలియనున్నాయి. పలు విద్యాసంస్థలు, పార్కులు, స్పోర్ట్స్ కాంప్లెక్సులు, కల్చరర్ సెంటర్లు రానున్నాయి. వీటితో పాటు టెక్నాలజీ పార్కుల నిర్మాణాలు సైతం జరుగనున్నాయి. నగర శివారులో ప్రస్తుతం 22 పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నాయి. వాటిల్లో నాచారం, మల్లాపూర్, చర్లపల్లి, మౌలాలి, ఉప్పల్, కూకట్‌పల్లి, జీడిమెట్ల, బాలానగర్, సనత్‌నగర్, మేడ్చల్, కుషాయిగూడ, గాంధీనగర్, పఠాన్‌చెరు, పాశమైలారం, రామచంద్రాపురం, కాటేదాన్, హయత్‌నగర్ ప్రాంతాలు ఉన్నాయి. వీటిని అక్కడి నుంచి ఓఆర్ఆర్ బయటికి తరలించే ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే మొదలు పెట్టింది.

*** మల్టీ యూజ్ జోన్లుగా ఏర్పాటు**

ప్రస్తుత పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న భూములను పరిశ్రమలు తరలి వెళ్లిన తర్వాత థర్డ్‌యూజ్ జోన్లుగా మార్చి, అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులు వంటి వాటిని నిర్మించడానికి ప్రభుత్వం అనుమతించినట్టు సమాచారం. ప్రస్తుత పారిశ్రామికవాడల్లో మొత్తం 9వేల ఎకరాలకు పైగా భూమిని గుర్తించారు. ఇందులో దాదాపు 5వేల ఎకరాల్లో ప్లాట్లు, కార్యాలయాలు, పాఠశాలలు, ఆపార్టుమెంట్లు, ఆస్పత్రులు, హోటళ్లు, టెక్ పార్కులను ఏర్పాటు చేసే ఆలోచనలు ఉన్నట్టు సమాచారం.

## రాష్ట్రంలో వంద రోజుల అభివృద్ధి ప్రణాళిక

హైదరాబాద్ : కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధులు మార్చిలోగా సమీకరించుకునేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎస్ఎస్ఎ నిధులు, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఇతర పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీనిపై ఢిల్లీలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకుని సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్య, వైద్యారోగ్య, గిరిజన సంక్షేమ శాఖల వారీగా కేంద్రం నుంచి సుమారు రూ.15 వేల కోట్లు రావాల్సి ఉందని వివరించారు. వాటిని సమీకరించుకుని రాష్ట్రంలోని పెండింగ్ పనులకు ఖర్చు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వచ్చేనెల 2, 3 తేదీల నుంచి జూన్ రెండో తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై వివిధ శాఖల వారీగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, వైద్యం, విద్య విభాగాల్లో ఈ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇటీవల గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిసినందున ఎన్నికైన వార్డుమెంబర్లు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు తదితర ప్రజాప్రతినిధులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించేందుకు ఈ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ఉపకరిస్తుందని వివరించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, రోడ్ల మరమ్మతులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు. రానున్న క్యాబినెట్ సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను మంగళవారంలోగా సమర్పించాలని సీఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, సీవీ ఆనంద్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి శేషాద్రి, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, అహ్మద్ నదీమ్, ఎన్ శ్రీధర్, యోగితారాణా, కార్యదర్శులు క్రిస్టినా చొంగ్తు, టికె శ్రీదేవి, స్టీఫెన్ రవీంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా ఆరోగ్య సేవలు

అమరావతి : ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలనేదే గేట్స్ ఫౌండేషన్ ఆశయమని ఛైర్మన్ బిల్‌గేట్స్ అన్నారు. అమరావతి పర్యటనలో భాగంగా సోమవారం ఆయన విజయవాడ చేరుకున్నారు. తొలుత ఎయిర్‌పోర్టులో మంత్రి నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అనిత తదితరులు స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా సచివాలయంలో ఆర్‌టిజిఎస్ కేంద్రానికి చేరుకోగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ స్వాగతం పలికారు. అదే సమయంలో అక్కడే ఉన్న మంత్రులను సిఎం పరిచయం చేశారు. డేటాలేక్, అవేర్ 2.0 వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, రాజధాని అమరావతి అంశాలపైనా, పౌరులకు అందిస్తున్న సేవలను సిఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీలో ప్రాపర్టీ రికార్డులకు కల్పిస్తున్న భద్రతనూ తెలిపారు. అలాగే చిత్తూరులో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. హెల్త్ రికార్డుల ప్రక్రియ బాగుందని కితాబిచ్చారు. ఆర్‌టిజిఎస్‌లో డిస్‌ప్లే వాల్స్‌పై యువ ఐఎఎస్ అధికారులు గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. డిజిటల్ విప్లవానికి భారతదేశంలో బలమైన పునాదులు ఉన్నాయని తెలిపారు. దీనిలో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్లో ఆరోగ్య రంగానికి సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయని, ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనేది తన ఉద్దేశమని చెప్పారు. విద్యార్థుల సరైన రీతిలో తగిన స్థాయిలో విద్యాబోధన చేయడానికి, విద్యారంగంలో మార్పులకు ఎఐ సహాయపడుతుందని, ఎఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఎఐని ఇంతలా ఉపయోగించడం లేదని, ఎపి ముందుండటం మంచి పరిణామమని పేర్కొన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని అన్నారు.

**2047తో స్వర్ణాంధ్ర సాకారం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బిల్‌గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ప్రజల సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను గేట్స్‌కు వివరించారు. పలు పథకాల గురించి వాటి సాధనకు చేస్తున్న కృషిని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం పది రంగాలు, 30 ప్రభుత్వ విభాగాల్లో ఎఐని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగితను 4.1 శాతం నుండి రెండు కంటే తక్కువకు తగ్గించడం, మహిళా కార్మికులను 45.8 శాతం నుండి 80 శాతానికి పెంచడం అక్షరాస్యతను 100 శాతం చేయడం ప్రధాన లక్ష్యాలని వివరించారు. విద్యారంగంలో అనుసరిస్తున్న ఆధునిక విధానాలకు గేట్స్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారంపై సంతోషం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం సాంకేతిక సాయం తీసుకుంటున్నామని, ఎఐ ద్వారా సాగుకు సలహాలు అందిస్తున్నామని తెలిపారు. వైద్య రంగంలో హైలెవల్ ఎక్స్‌పర్ట్ గ్రూపు ఏర్పాటు చేశామని జులైకల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సంజీవని అందుబాటులోకి తెస్తామని వివరించారు.

## ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో షురూ

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సు ఢిల్లీలో మొదలైంది. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. పలు స్టార్టప్‌ల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా భారత యువత ప్రతిభ, సామర్థ్యం ప్రపంచ దేశాలకు తెలుస్తాయనీ, ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు పడుతుందని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమని తెలిపారు. 'గ్లోబల్ సౌత్'లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమ్మిట్ భారత్‌లో జరుగుతుండడం గర్వకారణమని ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. ఈ ఎక్స్‌పోలో 600కుపైగా హైపొటెన్షియల్ స్టార్టప్‌లు కొలువుదీరాయి. 13దేశాల పెవిలియన్లు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈ నెల 19, 20 తేదీల్లో ప్రధాని మోడీతోపాటు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో ఈ సదస్సులో పాల్గొంటారు. వీరితో పాటు సుమారు 20దేశాల అధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. కాగా ఈనెల 20 వరకూ జరగనున్న ఈ సదస్సులో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో డెలిగేట్స్ తరలివచ్చారు. ఈ సదస్సులో ప్రధాన ఆకర్షణగా నిలవాల్సిన గూగుల్ సీఈఓ సుందర్ పిచారు, ఓపెన్ ఏఐ బాస్ సామ్ ఆల్ట్‌మన్ వంటి వారు ఇంకా భారత్ రాలేదు. వారి సెషన్లు బుధవారం నుంచి మొదలవుతాయి. సదస్సులో భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దిశానిర్దేశం ఎలా ఉండాలి, ప్రభుత్వాలు దీనిని ఎలా వినియోగించుకోవాలనే అంశాలపై వీరు చర్చించనున్నారు.

## చట్టసభ గొంతు నొక్కేస్తున్నారు !

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి చర్చలంటే చాలా చాలా ఇష్టం. పరీక్షా పే చర్చ, చారు పే చర్చ, డిన్నర్ పే చర్చ...ఇలాంటివన్నీ ఆయన ఆలోచనల నుంచి పుట్టుకొచ్చినవే. అయితే అవన్నీ చాలా వరకూ ఏకపక్షంగానే సాగుతుంటాయి. ప్రేక్షకులతో సంభాషించే సందర్భాలు ఉండవు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు లేదా పార్లమెంటరీ పార్టీ సమావేశాలు జరిగినప్పుడు కూడా జరిగేది ఇదే. మోడీ వస్తారు...ప్రసంగిస్తారు...నిష్క్రమిస్తారు. అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి గత ప్రధానుల వైఖరికి ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. సావధానంగా కూర్చొని ఇతరులు చెప్పేది వినరు. చర్చలలో భాగస్వామి కారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఇతరులు చెప్పింది విని నోట్స్ రాసుకునే వారు. వారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవారు. కానీ మోడీ వ్యవహార శైలి ఇందుకు భిన్నం. గత ప్రధానుల మాదిరిగా కాకుండా మోడీ చాలా అరుదుగా మాత్రమే పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతారు. పార్లమెంట్ అంటే తన విధానాలను ఆమోదించే సభగా ఆయన భావిస్తారు. దాని ప్రవేశద్వారం వద్ద తల వంచుకొని నమస్కరిస్తారు. కానీ దానికి గత పాలకుల మాదిరిగా తగిన గౌరవం ఇవ్వరు. ప్రస్తుతం జరుగుతున్న తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఈ నెల 13న ముగిశాయి. ఆ సమావేశాలలో ఆయన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విరామం తర్వాత వచ్చే నెల 9న సభ తిరిగి సమావేశం అవుతుంది. అప్పుడు కూడా రాహుల్ గొంతు నొక్కడానికి అధికార పార్టీ అవలంబించాల్సిన వ్యూహాన్ని ఆయన ఇప్పటికే రచించారు.

**ప్రతిపక్ష నేతే టార్గెట్**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో కుదుర్చుకున్న ఏకపక్ష వాణిజ్య ఒప్పందం, దాని వినాశకర ప్రభావాన్ని రాహుల్ బహిర్గతం చేయడం మోడీని ఆగ్రహానికి గురి చేసింది. రాహుల్‌పై ప్రధాని దాడికి కారణం అదే. ఒప్పందంలోని రహస్య నిబంధనలను రాహుల్ పదే పదే బయటపెట్టారు. తన ముందు మోకరిల్లాలంటూ ట్రంప్ చేసిన ఒత్తిడికి తలవంచి, ఆయనతో మోడీ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. 'మోడీని ఉక్కిరిబిక్కిరి చేశారు. ఆయన పగ్గాలు ట్రంప్ చేతిలో ఉన్నాయి. వాటిని ట్రంప్ బిగించిన ప్రతి సందర్భంలోనూ మోడీ లొంగిపోతారు. ట్రంప్ చెప్పిన ప్రతి దానికీ తల ఊపాల్సిందిగా ఆయనను బలవంతం చేస్తారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై మోడీ కోపగించుకోవడానికి ఈ మాటలే కారణమయ్యాయి. రాహుల్‌ను బీజేపీ నాయకులు ఎప్పుడూ 'పప్పు' అని, 'పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తుంటారు. అలాంటి వ్యక్తి తమకు అత్యంత భయంకరమైన ప్రత్యర్థిగా ఎదుగుతుండడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే సభ లోపల, బయట ఆయన గొంతు నొక్కడానికి, ఆయన్ని అవమానించడానికి తమ వద్ద ఉన్న అన్ని మార్గాలనూ సమీకరించారు.

**తీవ్ర ఆరోపణలతో తీర్మానం**

రాహుల్‌పై విరుచుకుపడడంతోనే మోడీ సంతృప్తి చెందడం లేదు. పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్షాలు చెబుతున్న అనేక మాటలను రికార్డుల నుంచి తొలగించాలంటూ సభాపతులపై ఒత్తిడి తెస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మలిఖార్జున ఖర్గే కూడా బాధితుల జాబితాలో ఉండడం గమనార్హం. రాహుల్‌పై బీజేపీ సభ్యుడు నిషికాంత్ దూబే ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పరిశీలిస్తే అది ఆ పార్టీ అగ్ర నేతల సూచనల మేరకే జరిగిందని అర్థమవుతోంది. ఆ తీర్మానంలో రాహుల్‌పై అనేక తీవ్రమైన ఆరోపణలు చేశారు. రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన చట్టసభకు పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని ఆ తీర్మానంలో కోరారు. అమెరికాకు చెందిన బిలియనీర్ జార్జ్ సోరస్, ఫోర్డ్ ఫౌండేషన్, యుఎస్ ఎయిడ్ వంటి భారత్ వ్యతిరేక శక్తులతో కలిసి రాహుల్ కుట్ర పన్నారని దూబే ఆ తీర్మానంలో ఆరోపించారు.

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. వరి బోనస్ బకాయి నిధులను విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ.514.36 కోట్ల బోనస్ నిధులను విడుదల చేసింది. దీంతో 2.17 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి రైతులకు సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా 2025-26లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రెండు లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం కలగనుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం వరి క్వింటాల్‌పై రూ.500 బోనస్ ఇస్తున్న విషయం తెలిసిందే. కనీస మద్దతు ధరకు ఈ రూ.500 అదనం. బకాయిల చెల్లింపుతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## కాంగ్రెస్‌దే పైచేయి

హైదరాబాద్ : మున్సిపల్ పాలక మండలి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల్లో సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాల్టీల్లో కోరం లేక 11 మున్సిపాల్టీల్లో ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. మిగిలిన 105 మున్సిపాల్టీల్లో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా హంగ్ ఏర్పడిన మున్సిపాల్టీల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. మొత్తం 36 మున్సిపాల్టీల్లో హంగ్ ఏర్పడగా, 11 చోట్ల ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 25 హంగ్ ఏర్పడిన స్థానాల్లో 15 మున్సిపాల్టీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మరో 5 మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్, 4 చోట్ల ఇండిపెండెంట్లు, మరోచోట ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు గెలుచుకున్నాయి. దీనితో కాంగ్రెస్‌పార్టీ గెలిచిన మొత్తం మున్సిపాల్టీల సంఖ్య 81కి చేరింది (ఫలితాల ప్రకటన రోజు కాంగ్రెస్ 66 చోట్ల పూర్తి మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే). బీఆర్ఎస్ సంఖ్య 18కి పెరిగింది. (ఫలితాల రోజు పూర్తి మెజారిటీతో బీఆర్ఎస్ 13 చోట్ల గెలిచింది). అలాగే 7 కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో ఐదింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ కార్పొరేషన్లను దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్లు అదిలాబాద్, జమ్మికుంట, మహబూబాబాద్, భైంసా మున్సిపాల్టీలను గెలుచుకున్నారు. అయితే వీరంతా కాంగ్రెస్ మద్దతుతోనే గెలిచారు. వద్దేపల్లి మున్సిపాల్టీలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై గెలిచిన వారందరూ కాంగ్రెస్‌లో చేరామని ప్రకటించినప్పటికి అధికారికంగా ఎన్నికల సంఘం వారిని గుర్తించలేదు. దాంతో వారు ఫార్వర్డ్ బ్లాక్ నుంచే గెలిచారని ప్రకటించింది. మున్సిపాల్టీల్లో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్, అదిలాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో హస్తం హవా కొనసాగింది. ఇక్కడ 80 శాతానికి పైగా చైర్మెన్ పదవులను ఆ పార్టీ దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చింది. మెదక్ జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాల్టీలో కోరం లేక చైర్మెన్ ఎన్నిక వాయిదా పడింది. ఆ జిల్లాలో మిగిలిన 18 స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో 9 స్థానాలను దక్కించుకున్నాయి.

# అంగనవాడి సేవల్లో నాణ్యత పెంచాలి

* **రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి**



ప్రజా స్వూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పోషణ అభియాన్ సమీక్ష సమావేశంలో రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి అంగనవాడి కేంద్రాల పనితీరుపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతి అంగనవాడి కేంద్రం ఉదయం 9 గంటలకు తప్పనిసరిగా ప్రారంభించి టీచర్లు, హెల్పర్లు, లబ్దిదారుల హాజరును పోషణ ట్రాకర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.పోషకాహార లోపం, తక్కువ బరువు సమస్యలతో బాధపడుతున్న పిల్లలను వైద్యశాఖ సమన్వయంతో ప్రత్యేకంగా పర్యవేక్షించి అవసరమైతే న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్లకు పంపించాలని సూచించారు. ప్రతినెల పిల్లల ఎత్తు, బరువులను ఆధునిక పరికరాలతో పరీక్షించి సరైన సమయంలో పోషకాహారం అందించాలని తెలిపారు.కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా 'ఇందిరమ్మ అమృతం' పథకం ద్వారా మిల్లెట్స్‌తో తయారు చేసిన ఆహారం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పౌష్టికాహార పంపిణీలో నిర్లక్ష్యం ప్రదర్శించే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగనవాడి కేంద్రాల్లో న్యూట్రి గార్డెన్స్ అభివృద్ధి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని జే. స్వర్ణలత లెనినా, సిడిపీవోలు ప్రసన్నలక్ష్మి, జయలక్ష్మి, తార, అరుణ కుమారి, పద్మశ్రీ, చైతన్య, సలోమి, హేమ సత్య, జ్యోతి, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పొనుగోటి సంపత్, డీసీపీవో హరికుమారి, చైల్డ్ లైన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదలపై చర్చించారు.కాలనీల్లో తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే కమిషనర్‌ను కోరారు. ప్రజల నుంచి అందిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కుమార స్వామి, ఎస్. ఏ. రహీమ్, మురళి పంతులు, వంజరి ప్రవీణ్, శంకర్ బాబు, సాయి రెడ్డి, వెంకట్ రాజు, జి.వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలతో ఓడి బియ్యాలతో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథ అలయం



మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి : శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ దేవాలయంలో శివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి అన్నపూజా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేరేడ్మెట్ లో ఉన్న మూడు గుళ్ళు మరియు శ్రీ రామ్ మందిర దేవాలయం మరియు వీరాంజనేయ స్వామి దేవాలయం వాళ్ళు స్వామి వారికి పట్టువస్త్రాలు ఓడి బియ్యాలు సమర్పించారు ఈ సందర్భంగా అందరిని దేవాలయ కమిటీ సభ్యులు శాలువులతో సత్కరించీన దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శివరాత్రి పర్వదినం సందర్భంగా గత 101 సంవత్సరాలుగా స్వామివారికి అన్నపూజ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## మేయర్ గా బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ గా ఎండి అష్రఫ్ అలీ మహమ్మద్




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నల్లగొండ కార్పొరేషన్ తొలి మేయర్గా 32వ వార్డు కార్పొరేటర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే డిప్యూటీ మేయరుగా 45వ డివిజన్ కార్పొరేటర్ ఎండి అష్రఫ్ అలీ మహమ్మద్ ఎన్నికయ్యారు. సోమవారం నల్లగొండ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ డిప్యూటీ మేయర్లతోపాటు 48 కార్పొరేటర్ల చేత పదవీ ప్రమాణ స్వీకారాన్ని స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ చేయించారు ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు.

# పేరుకు కొత్తగూడెం కార్పొరేషన్

* **పదవులు పాల్వంచ, సుజాతనగర్ కార్పొరేటర్ల వశం**
* **కొత్తగూడెంలో 29 డివిజన్లు ఉన్నా దక్కని ప్రాతినిధ్యం**
* **రిజర్వేషన్లు కొంపముంచాయంటున్న 'గూడెం' వాసులు**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం కార్పొరేషన్ తొలి పాలకవర్గం ప్రమాణస్వీకారం పూర్తయి పాలన పగ్గాలు చేపట్టారు. మేయర్‌గా సుజాతనగర్ మండలంలోని 20వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ బాధ్యతలు స్వీకరించగా, ఉప మేయర్‌గా పాల్వంచ పట్టణంలోని 8వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలిత కుమారి బాధ్యతలు తీసుకున్నారు. గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగూడెం మున్సిపాలిటీలో పాల్వంచ మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని కొంత ప్రాంతాన్ని విలీనం చేస్తూ కొత్తగూడెం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. కొత్తగూడెం కార్పొరేషన్‌కు అటు పాల్వంచ మున్సిపాలిటీ 12 కిలోమీటర్లు, సుజాతనగర్‌లోని ప్రాంతాలు సుమారు 10 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. గత ఎన్నో సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో పాల్వంచ మున్సిపాలిటీకి పాలకవర్గాలు లేవు. కార్పొరేషన్‌లో విలీనం తరువాత పాల్వంచ మున్సిపాలిటీలోని డివిజన్లకు సైతం ఎన్నికలు జరిగాయి. విలీనం తరువాత కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 డివిజన్లు రూపుదిద్దుకోగా అందులో 29 డివిజన్లు కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో, 27 డివిజన్లు పాల్వంచ మున్సిపల్ పరిధిలో, 4 డివిజన్లు సుజాతనగర్ మండల పరిధిలో ఉన్నాయి.

* **పదవులు పాల్వంచ, సుజాతనగర్ కార్పొరేటర్ల వశం**

కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్, ఉప మేయర్ పదవులు సుజాతనగర్, పాల్వంచ మండలాల పరిధిలోని డివిజన్లకు వెళ్లడం గమనార్హం. పేరుకు కొత్తగూడెం కార్పొరేషన్ అయినప్పటికీ నూతనంగా విలీనం అయిన సుజాతనగర్ మండలంలోని 20వ డివిజన్ నుంచి ఎన్నికైన సిపిఐ కార్పొరేటర్ మూడ్ గణేష్‌కు మేయర్ పదవి లభించగా, పాల్వంచ మున్సిపల్ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ అయిన సిరిపురపు లలిత కుమారికి ఉప మేయర్ పదవి దక్కింది. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి 29 డివిజన్లలోని వారికి ఏ ఒక్క పదవీ దక్కకపోవడంతో వారంతా నిరాశలో ఉన్నారు. వాస్తవానికి కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 29 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లలో ఆయా పార్టీలకు చెందిన సీనియర్లు ఉన్నప్పటికీ మేయర్ పీఠం ఎస్‌టి జనరల్ రిజర్వు కావడం, పొత్తులో భాగంగా సిపిఐకి వెళ్లడంతో ఆ పదవి మూడ్ గణేష్‌ను వరించింది. కాని ఉప మేయర్ పదవికి ఎవరినైనా ఎంపిక చేసే అవకాశం ఉన్నప్పటికీ సీనియర్లను, సీనియర్ నాయకుల బంధువులను కాదని పాల్వంచలోని కార్పొరేటర్‌కు పదవి కేటాయించడం పట్ల పలువురు కాంగ్రెస్ అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. పేరుకు కొత్తగూడెం కార్పొరేషన్ అయినప్పటికీ పదవులు మాత్రం సుజాతనగర్, పాల్వంచ వాసులకు దక్కడంతో కొత్తగూడెం వాసులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్లే తమ కొంపముంచాయని, ఎస్టీలు అధికంగా ఉండే పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలకే లాభం చేకూరిందని అంటున్నారు. మరి కాంగ్రెస్ అధిష్టానం కొత్తగూడెం పరిధిలోని కార్పొరేటర్లను ఏ విధంగా మచ్చిక చేసుకుంటుందో వేచి చూడాలి.

# భక్తి శ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణం

ప్రజాస్ఫూర్తి జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో వీర్లగుట్ట పై వెలిసిన కంకాలమ్మ కేతేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున శివ పార్వతుల కల్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ పూజారి భూమయ్య శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ ఛైర్మెన్ ఎం.ఆర్ నర్సింగరావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఎమ్మార్ నరసింగ రావు, కోశాధికారి పిల్లి మల్లయ్య, గౌరవ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య,ఉపాధ్యక్షులు పర్ల కనకయ్య, ఆలయ కమిటీ సభ్యులు సూరనేని కొండయ్య, పోతు సురేష్, పోతు రమణ, మదిరే సతీష్, నగురు మహేందర్, పిల్లి అంజయ్య, కోడి జుట్టు రాజన్న, నగురు సతీష్, నగురు నరేష్ ,సంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు .



# రక్తదానం చేయండి.. ప్రాణ దాతలు కండి..

* **జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి**
* **కన్‌సాన్‌పల్లిలో రక్తదాన శిభిరానికి విశేష స్పందన**




అందోలు, ప్రజాస్ఫూర్తి: రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతలుగా నిలువాలని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలో ధీరజ్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జోగిపేట లయన్స్‌క్లబ్ సహాకారంతో నిర్వహించిన ఉచిత రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఓ నిండు ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. ప్రతి వ్యక్తి మూడు నెలలకొకసారి రక్తదానం చేయాలని రక్తదానంతో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు.అన్నిదానాల కన్న రక్తదానం గొప్పదన్నారు. రక్తదానం ద్వారా యువతలో మానవత విలువలు పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు స్వచ్చందంగా ముందుకు వచ్చి సుమారుగా 50 మంది రక్తదానం చేయడం గర్వకారణమని వారిని అభినందించారు. రక్తదానానికి సంబందించిన సర్టిఫకేట్లను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ కేంద్రం నిర్వహకులు అందజేశారు. రక్తదాన శిభిరానికి గ్రామస్తుల నుండి విషేశ స్పందన లభించింది. ముఖ్యంగా యువకులు రక్తదానం చేయడానికి ఉత్సహాంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అద్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ పిఆర్‌ఓ డాక్టర్ అనంతరెడ్డి, లయన్స్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, ఏఎంజీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మాణిక్‌రెడ్డి, వెంకటేశం, గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గజేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మధవరెడ్డి, శివచందర్, గొల్లకుర్మ సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, బిఆర్‌ఎస్ నాయకులు దేవునూరి క్రిష్ణ,వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, కాల్వమీది ప్రభు,పెండ నవీన్, ధీరజ్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులు శివమాణిక్యం, సాయికిరణ్‌రెడ్డి, మంద శ్రీకాంత్, వని సంగమేశ్వర్, ప్రకాశం, ఆసీఫ్, కిషన్, పోచయ్య, చెట్ల రమేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయం

* **నూతన పాలక వర్గానికి అభినందనలు**
* **ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం : కార్పోరేషన్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్పోరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎకగ్రీవ ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాత నగర్లోని కొంత ప్రాంతం కలుపుకుని కార్పోరేషన్గా ఏర్పడిందని, ఆ కార్పోరేషన్కు ఈనెల 11న ఎన్నికలు జరగగా, 13న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని చెప్పారు. చిన్నచిన్న బేదాభిప్రాయాల కారణంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు విడివిడిగా స్నేహపూర్వక పోటీలో భాగంగా ఎన్నికల్లోకి వెళ్లినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సిపిఐ 22 డివిజన్ల వ్యాప్తంగా విజయం సాధిచడంతో పాటు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపిన స్వతంత్ర కార్పోరేటర్తో కలిసి మొత్తం 23 సీట్లు సాధించామ న్నారు. సిపిఐకి చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యుటీ మేయర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పోరేషన్ ఎంతో అభివృద్ధి చెందనుందని హైదరాబాద్ తర్వాత అంతటి విశిష్టత ఇక్కడ ఉందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి మరింతగా జరుగుతుందని, పెద్దపెద్ద కంపెనీలు ఇక్కడికి రావడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని, త్వరలో విమానాశ్రయంతో పాటు, పెద్దపెద్ద పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. రాగద్వేషాలకు, పార్టీలు, వ్యక్తులు, శక్తులకు అతీతంగా అభివృద్దే ధ్యేయంగా అభివృద్ధికి పాటుపడతామని, సానుకూల దృక్పదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన పాలక మండలికి, మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు తెలిపారు. సుపరిపాలన దిశగా ముందుకు సాగాలని, కార్పోరేషన్ అభివృద్దే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకుని చక్కటి పాలనను ప్రజలకు అందించాలని కూనంనేని సూచించారు.

## హర హర మహాదేవ శంభో శంకర

* **మాణిక్యప్రభు ఆలయం వద్ద శివపార్వతుల కల్యాణం...**



అందోలు, ప్రజాస్ఫూర్తి :అందోలు మండల పరిధిలోని కన్ సాన్ పల్లి గ్రామంలో మాణిక్య ప్రభు ఆలయం వద్ద సోమవారం శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. శేరి నర్సింహారెడ్డి దంపతుల చేతుల మీదుగా పురోహితులు ఆనంద్ శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య కల్యాణ మహోత్సవం వైభవంగా కొనసాగింది.శివపార్వతులను పట్టువస్త్రాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో కల్యాణ వేదికను ఏర్పాటు చేశారు. 'హర హర మహాదేవ శంభో శంకర.. 'ఓం నమఃశివాయ' అంటూ భక్తుల శివనామస్మరణ లు చేస్తూ శివపార్వతుల వివాహ వేడుకలు చూస్తున్నంత సేపు భక్తులు తన్మత్వయంతో పులకరించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి కళ్యాణ అనంతరం శివపార్వతులకు మంగళ హారతులు పట్టారు.ఈ సందర్భంగా భక్తులు శివ పార్వతులను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జోగిపేట ఏయంసి మాజీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, సురేష్‌రావు, ఉప సర్పంచ్ మొరబోయిన కృష్ణ, కాంగ్రెస్ యువ నాయకులు అందులపల్లి రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, గజాడ వీరేశం, కాడెం మాణయ్య, రుక్మారెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కార్పొరేటర్ సుప్రియ పర్యటన



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కార్పొరేటర్‌గా గెలిచి పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రజాసమస్యలపై దృష్టి పెట్టారు కొత్తగూడెం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ. తన డివిజన్ పరిధిలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. కార్పొరేషన్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలను నేరుగా కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్ల కాలంలో దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై విశ్వాసంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, వారి సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఆకునూరి సుప్రియ పేర్కొన్నారు. డివిజన్ పర్యటనలో భాగంగా రామవరం వెల్ఫేర్ సెంటర్ ఏరియాకు చేరుకున్న కార్పొరేటర్ ఆకునూరి సుప్రియకు ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా కుటుంబ సభ్యులతో కలిసి మందార మొక్కను అందజేశారు. తెలంగాణ క్రీడా ప్రాంగణం, పార్కుల్లో మరిన్ని పచ్చని మొక్కలు నాటాలని చిన్నారి చేసిన విజ్ఞప్తికి సుప్రియ సానుకూలంగా స్వీకరించారు. డివిజన్‌ను మొక్కలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని వినతి



ప్రజాస్ఫూర్తి, జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ ప్రభుత్వ కార్యాలయంలో అంగన్వాడి కేంద్రంలో, వెలుగు కేంద్రంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున గ్రామ వార్డు మెంబర్ నల్ల తిరుపతి ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బోర్డులు లేకపోవడం వలన సామాన్య ప్రజలు సమాచారం కోసం ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని కావున అధికారుల వివరాలతో కూడిన బోర్డులను ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని కోరారు.

# ఝాన్సీ లక్ష్మీ బాయి చేత కలెక్టరేట్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభం



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ సముదాయంలో కలెక్టర్ ఆదేశాలతో డీఎస్డబ్ల్యూఓ స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్‌ను ఆర్‌జేడీ ఝాన్సీ లక్ష్మీ బాయి ప్రారంభించారు. హబ్ సిబ్బందిని అభినందించారు. కలెక్టరేట్‌కు చంటి పిల్లలతో వచ్చే తల్లులకు ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి కేంద్రాలు బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లలో కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశు ఆరోగ్యం, పోషకాహారం పై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో హసీనా, భార్గవి, సీడీపీవోలు ప్రసన్న లక్ష్మి, పద్మశ్రీ, తార, సలోమి, అరుణ, జయలక్ష్మి, జ్యోతి, చైతన్య, డీహెచ్ ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ సంతోష రూప, సఖి రాజమణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన



ప్రజాస్ఫూర్తి జన్నారం: హైదరాబాద్ రాష్ట్రపతి నిలయం ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక మహోత్సవంలో నటరాజ కళాక్షేత్రం జన్నారం, లక్షెట్టిపేట శాఖలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం పలువురిని ఆకట్టుకుంది. వారు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభలోని ప్రతి ఒక్కరు మంత్రముగ్ధులయ్యారు. సభకు హాజరైన ప్రముఖులు, కళాభిమానులు విద్యార్థుల ప్రతి ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మల గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రపతి నిలయంలో నాట్యం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మా విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్య పరిచిన పలువురిని ఆకట్టుకుందని అన్నారు.

# ఈశ్వరాలయం వద్ద మహా అన్నధానం

*** పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామస్తులు**



అందోలు, ప్రజాస్ఫూర్తి : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలోని ఈశ్వరాలయం వద్ద సోమవారం మహా అన్నధాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ అన్నదాన కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమై రాత్రి వరకు కొనసాగింది. శివరాత్రి ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులతో పాటు గ్రామ మహిళులు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చూసుకున్నారు. సుమారుగా రెండు వేల మంది భక్తులు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాలొన్నవారందరికీ కూర్చోబెట్టి అన్నం వడ్డించే ఆనాటి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ అన్నదానాన్ని చేపట్టారు. సుమారుగా 50 మందికి పైగా అన్నదాన సేవకులు దీక్షగా పనులు చేసి విజవంతం చేయడంలో కృషి చేయడం పట్ల గ్రామస్తులు వారిని అభినందించారు.

*** 12ఏళ్లుగా మహా అన్నదానం..**

ఈ మహా అన్నధాన కార్యక్రమం సుమారుగా 12 ఏళ్ల క్రితం ప్రారంభమై ప్రతిఏటా అన్నధాన కార్యక్రమంలో పాల్గొనే భక్తుల సంఖ్య యేటేటా పెరుగుతూ వస్తుంది. కొంతమంది సభ్యులు జట్టుగా కలిసి వారి స్వంత డబ్బులతో పాటు ఇతరులు ఇచ్చిన చందాలతో ఈ మహా అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇలా ప్రతి ఏటా శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టిన మరునాడు ఈ మహా అన్నధాన కార్యక్రమం నిర్వహిస్తారు. అనగా భక్తులు ఉపవాస దీక్షలను విరమించేందుకు ఆలయం వద్దకు వచ్చి అన్నధాన కార్యక్రమంలో పాల్గొని ఉపవాస దీక్షలను విరమిస్తారు. ఉపవాస దీక్షలు చేపట్టిన వారితో పాటు గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు శివరాత్రి పండగ సందర్భంగా శివుని ప్రసాదంగా భావిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడికి వచ్చి అన్నధాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ అన్నధాన కార్యక్రమం ఒకరోజు నిర్విరామంగా అన్నదానం జరుగుతుంది. మహా అన్నదానంలో బెల్లంతో చేసిన పాయసం ప్రత్యేకం.

# ఘనంగా ధీరజ్ రెడ్డి జన్మదిన వేడుకలు

*** భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**



అందోలు, ప్రజాస్ఫూర్తి :అందోలు మండలం లోని కన్ సాన్ పల్లి గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు, సర్పంచ్ కంటెస్టెడ్ అభ్యర్థి నోమన్నగారి ధీరజ్ రెడ్డి జన్మదిన వేడుకలు వందలాది మంది అభిమానుల మధ్య జరిగింది. 15వ తేదీ అర్ధరాత్రి నుంచే ధీరజ్ రెడ్డి నివాసానికి వందలాది మందిగా యువకులు, పార్టీ శ్రేణులు తరలివచ్చి కేక్ లు కట్ చేయించి బాణా సంచాలు కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాత్రి అర్ధరాత్రి వరకు జన్మదిన సంబరాలు జరిగాయి. సోమవారం ఉదయం ధీరజ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తుల నుండి భారీ స్పందన లభించడంతోపాటు ఆయన గ్రామ సేవ పట్ల గల ధర స్వభావం పై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు గ్రామానికి చెందిన ఆయా సంఘాల నాయకులు, యువకులు ప్రజలు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు ఏర్పాటు చేశారు. ధీరజ్ రెడ్డి ఇంటి వద్ద డిజే పాటలు, టపాసులు శబ్దాలతో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ తన ప్రత్యేక అనుచర బలగంతో అక్కడికి చేరుకొని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి ధీరజ్ రెడ్డి కి బర్త్ డే విషెస్ తెలియజేశారు. బజరంగ్దళ్ సభ్యులు మాణిక్యం, శ్రీనివాస్, శ్రీశైలం, కృష్ణ మహారాజ్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ ఫోటోను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేరి మాణిక్ రెడ్డి, చిలుకంటి వెంకటేశం, పార్టీ గ్రామ అధ్యక్షుడు గజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మాధవరెడ్డి, శివ చందర్, హన్మంత్ రెడ్డి, నాయకులు పెండ నవీన్, కల్వమీది ప్రభు, శ్రీను, చాకలి పాపయ్య, బైండ్ల కృష్ణ, ప్రసాద్, ఎల్లయ్య, అర్జున్, అసిఫ్,ధీరజ్ రెడ్డి పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## జేఈఈ మెయిన్స్ 2026 సెషన్1 పరీక్షలలో

# శ్రీ వశిష్ట విద్యాసంస్థల ప్రభంజనం

*** జేఈఈ మెయిన్స్ మరోసారి తన సత్తా చాటిన శ్రీ వశిష్ట విద్యాసంస్థలు..**

శేర్లింగంపల్లి: ప్రజాస్ఫూర్తి; నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహింపబడిన జేఈఈ మెయిన్స్ 2026 సెషన్1 పరీక్షలలో శ్రీ వశిష్ట విద్యాసంస్థలలో ఎటువంటి ఐఐటి ఫౌండేషన్ లేకుండా వచ్చిన సాధారణ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్ పర్సన్ శ్రీమతి లింగమనేని ప్రమీల రాణి గారు మాట్లాడుతూ.... రెండు తెలుగు రాష్ట్రాలలో JEE Advanced కి 63% సక్సెస్ రేట్ తో అర్హత సాధించి శ్రీ వశిష్ట అత్యుత్తమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇప్పటివరకు అందిన ఫలితాలలో శ్రీ వశిష్ట విద్యార్థులు చల్ల సాయి వెంకట ఆదిత్య (99.80% tile), కట్టా హితేష్ (99.77% tile), సి బి జయంత్ (99.69% tile), ధ్రువంతేజ్ (99.14% tile), రిషి కీర్తన్ రెడ్డి (99.12% tile) లు 99 పర్సంటైల్ పైగా సాధించారని తెలియజేశారు.పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, అనుభవం మరియు అంకిత భావం గల అధ్యాపకుల బోధన, అధ్యాపకేతర సిబ్బంది నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల నిర్విరామ కృషి వలన ఈ విజయాలు సాధ్యమయ్యాయి అన్నారు. శ్రీ వశిష్ట విద్యాసంస్థలను నమ్మి విద్యార్థులను చేర్చిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి తరగతిలో తక్కువ మంది విద్యార్థులు ఉండడం వలన ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం సాధ్యం అయిందని, దీనితో పాటు అధ్యాపకులు క్లాస్ అనంతరం వారికి ఎప్పటికప్పుడు సందేహాలు నివృత్తి చేయడం వలన, అలానే ఏ రోజు జరిగిన పాఠ్యాంశాలు ఆ రోజే విద్యార్థి పూర్తి చేసుకునే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. రెట్టింపైన ఉత్సాహంతో ఎన్టిఎ నిర్వహించేజేఈఈ మేన్స్ సెషన్ 2, జేఈఈ అడ్వన్స్ , ఎన్ఈఈటి ఇతర పరీక్షలలో కూడా తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొత్తగూడెంలో గంజాయి రహిత రామవరం కోసం

# టూ టౌన్ పోలీసుల విన్నపం



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం పట్టణంలోని రామవరం పరిసర ప్రాంతాలను గంజాయి, గుడుంబా, అక్రమ మద్యం కార్యకలాపాలు మరియు దొంగతనాల నుండి విముక్తి చేయాలని టూ టౌన్ సీఐ డి.ప్రతాప్ ప్రజలు, ప్రజాప్రతినిధులను కోరారు. రామవరం పరిధిలోని ఎస్సీబీ నగర్, సిఆర్పీ క్యాంపు, ఓల్డ్ రామచంద్ర కాలేజీ ప్రాంతం, వేణుగోపాల్ స్వామి ఆలయం పరిసరాలు, రామవరం మార్కెట్ ప్రాంతం, అంబేద్కర్ పార్క్, గణేష్‌చమాన్, రాజేందర్ నగర్ బస్తీ, పంజాబ్ గడ్డ, నాగయ్య గడ్డ, వానందాస్ గడ్డ, చిట్టి రామవరం ప్రాంతాల్లో మద్యం సేవకులు, గంజాయి వినియోగదారులు అధికంగా చేరుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల దొంగతనాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన ఆస్తులను రక్షించుకోవాలంటే పోలీసులకు సహకారం అవసరమని సూచించారు. ఇటీవల ఎన్నికైన ఆరు డివిజన్ల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంలో సహకరిస్తే గంజాయి రహిత, నేరరహిత రామవరం సాధ్యమవుతుందని టూ టౌన్ పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏకగ్రీవ ఎన్నిక నగర అభివృద్ధికి మంచి సంకేతం




*** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ,ఫిబ్రవరి 16, ప్రజాస్ఫూర్తి : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగర అభివృద్ధికి మంచి సంకేతమని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ నగర మేయర్ కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్ ,కార్పొరేట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని 48 మంది కార్పొరేటర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో ఉన్నంత కాలం కార్పొరేటర్లు ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని మంత్రి సూచించారు. ఏ సమస్య వచ్చినా ముందుగా మేయర్ దృష్టికి, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల ఫ్రీ కరెంటు బిల్లు చెల్లించిందని, ఒక్కో కుటుంబానికి సుమారు 50 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు భారం తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో ఎంపీగా తనకు ఉన్న పరిచయాలతో ఢిల్లీ నుంచి నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 700 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.అభివృద్ధి ఇప్పుడు మీ చేతుల్లో ఉందని కార్పొరేటర్లకు స్పష్టం చేశారు. మేయర్‌తో సమన్వయం చేసుకుని నల్గొండ నగర అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అన్ని పార్టీల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఏకమవ్వాలని సూచించారు. .మూడేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండి, పూర్తిగా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. తనకుపదవులుముఖ్యమేమీ కావని, అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గెలిచిన ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం కృషి చేయాలని, మూడేళ్లలో నల్గొండ కార్పొరేషన్ జాతీయ స్థాయి అవార్డు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. నగరంలో శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని, వెంటనే మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు.ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎంఐఎం ఎమ్మెల్సీ ఆఫన అలీ , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ అమీర్, గ్రంథాల సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవ ఊరేగింపు

*** ఊరేగింపులో వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



అందోలు, ప్రజాస్ఫూర్తి: అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలోని మాణిక్య ప్రభు ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. సోమవారం రథోత్సవ ఊరేగింపులో భాగంగా రథంపై శివపార్వతుల విగ్రహాలను ఉంచి రథోత్సవ ఊరేగింపు చేపట్టారు. గ్రామ సర్పంచ్ తెనుగు సునీత మహిపాల్ కొబ్బరికాయ కొట్టి రథ ఊరేగింపు ప్రారంభంచారు. మాణిక్య ప్రభు ఆలయం వద్ద ప్రారంభమైన రథ ఊరేగింపు గ్రామంలోని పురవీధుల గుండా డప్పు చప్పుల్ల మధ్య శోభయాత్ర నిర్వహించారు. భక్తులు ఓం నమఃశివాయ అంటూ రథాన్ని ముందుకు తాళ్లతో లాగారు. యువకులు, చిన్నారులు రథాన్ని ముందుకు లాగడంలో ఉత్సహాన్ని చూపారు. దారి పొడవున మహిళలు రథాన్ని ఎదురుగా వెళ్లి నీళ్ల బిందెలతో నీళ్ల చాకలు పెట్టి హారతులు పట్టారు. హనుమాన్ మందిరం వద్ద నుండి శివాలయం వరకు అటు తర్వాత యధాస్థానానికి రథాన్ని చేర్చారు. కార్యక్రమంలో నిర్వహకులు శేరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు మహిపాల్, రామకళ దుర్గేష్, కలపల్లి కవిత ప్రభు, రమేశ్‌గౌడ్, నాగార్జునరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరేశం, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహా రెడ్డి, చెక్రాల వెంకయ్య, జోగాల మాణయ్య, బుసనెల్లి శ్రీను తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం న్యాయవాదుల విధుల బహిష్కరణ..



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: హైదరాబాద్ లో అత్తపూర్ న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు నిరసనగా ఫేడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్య కు నిరసనగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు విధులు బహిష్కరణ చేశారు. అనంతరం ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కోర్టు గేట్ బయట ప్లకార్డ్ లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ కు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వలను గోపి కృష్ణ డిమాండ్ చేశారు. న్యాయవాదులకు సంరక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఫేడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లను జనపరెడ్డి గోపి కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హన్మంతరావు, చిరంజీవి రావు, పి. నాగేశ్వరరావు, కే.పుల్లయ్య, మన్మోహన్, యెర్రాపాటి కృష్ణ, శ్రీధర్, మహమ్మద్ సాదిక్ పాషా, మారపాక రమేష్, మహేష్, చిన్ని కృష్ణ, విజయ్, రమేష్, ఎర్ర శ్రీను, మధన్ మోహన్, కేపి, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన



ప్రజాస్ఫూర్తి జన్నారం: హైదరాబాద్ రాష్ట్రపతి నిలయం ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక మహోత్సవంలో నటరాజ కళాక్షేత్రం జన్నారం, లక్షెట్టిపేట శాఖలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం పలువురిని ఆకట్టుకుంది. కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభలోని ప్రతి ఒక్కరు మంత్రముగ్ధులయ్యారు.సభకు హాజరైన ప్రముఖులు, కళాభిమానులు విద్యార్థుల ప్రతి ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మల గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రపతి నిలయంలో నాట్యం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మా విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్య పరిచిన పలువురిని ఆకట్టుకుందని అన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగడంపై ఆలోచిస్తున్నా

**: జీవన్ రెడ్డి**



మేడిపల్లి: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని, అవమానాలు ఇంకెంతకాలం భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. ఛైర్మన్ పదవి ఎవరికి ఇస్తారన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు సమాచారం. ''ఈ ఎన్నిక ముగింపు కాదు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉన్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..!'' అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# నూతన కార్పొరేటర్లు చరిత్రలో నిలిచిపోయేలా పని చేయాలి

* **మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతనంగా ఎన్నికైన మొదటి కార్పొరేటర్లు చరిత్ర లో నిలిచిపోయేలా పని చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ,ప్రజలకు మంచి సేవలు అందించి గొప్ప పేరు తెచ్చుకోవాలని, పదవులు శాశ్వతం కాదని, ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేసే మంచి నడవడికతో, అన్ని వర్గాల ప్రజల మన్ననలను చూరగొనాలని, సమస్యలను మేయర్ తో పాటు,అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి కోరారు. సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలలో ఆయన పాల్గొనడమే కాకుండా, నల్గొండ కార్పొరేషన్ నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం నూతన కార్పొరేటర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండలో సామాజిక న్యాయం చేసేందుకు డిప్యూటీ మేయర్ పదవిని మైనార్టీ వర్గాలకు అందించడం జరిగిందని, కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు అందరూ కలిసి పనిచేయాలని, పట్టణ అభివృద్ధి మీ చేతుల్లో ఉందని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మరింత అభివృద్ధి సాధిస్తామని, పేదల సంక్షేమం విషయంలో రాజీ పడవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నదని, రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా బీదలందరికి ఆరు కేజీల సన్నబియానిస్తున్నదని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పేరుమీద ఇప్పటివరకు 5000 కోట్ల రూపాయలు విద్యుత్తు బోర్డుకు చెల్లించడం జరిగిందని టీర్లపారు. తన స్వంత నిధులతో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి లాప్రోస్కోపిక్ యంత్రం తెప్పించడమే కాకుండా, మాన్యం చెల్క ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతున్నదని, అది పూర్తయ్యే దశలో ఉందని, బొట్టుగూడ పాఠశాలలాగే మరో నాలుగు పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు .నల్గొండ అభివృద్ధికి నిధులకు కొరత లేదని, త్వరలోనే నల్గొండ మున్సిపాలిటీకి 1137 కుట్టుమిషన్లు రానున్నాయని,వీటిని అన్ని వార్డులకు సమానంగా పంచుతామని, పేద మహిళలకు వీటిని అందించాలని, కార్పొరేటర్లు అందరు కలిసి పనిచేస్తే తక్షణమే ముఖ్యమంత్రి ద్వారా 100 కోట్ల రూపాయలు నల్గొండ కార్పొరేషన్ కు తెప్పించే ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.కాగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్ గా అస్రఫ్ అలీ మొహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రవణ్ ఆధ్వర్యంలో మేయర్, డిప్యూటీ మేయర్ ల ఎన్నికలను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. మేయర్, డిప్యూటీ మేయర్లను కార్పొరేటర్లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మేయర్,డిప్యూటీ మేయర్లతో పాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ మొదటిసారిగా మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు, కార్పొరేటర్లైన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్పొరేటర్ల పై ఉందన్నారు. అన్ని డివిజన్లను సమానమైన అభివృద్ధికి కృషి చేయాలని, ప్రస్తుతం పురోగతిలో ఉన్న పథకాలన్నీ అందరి సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను తనిఖీ చేస్తూ చట్టానికి లోబడి ప్రజలతో మమేకమై పనులు చేపట్టాలని సూచించారు. నల్గొండ కార్పొరేషన్ నూతన మేయర్ గా ఎన్నికైన బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నల్గొండ కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలుఅప్పగించినందుకు కష్టపడి పనిచేసి ప్రజలకు మేలు చేస్తానని అన్నారు. తనకు మేయర్ అవకాశాన్ని కల్పించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు .తనకు తన భర్త కుటుంబానికి రాజకీయాలలో ఉన్న అనుభవాన్ని ఆధారం చేసుకుని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇకపై నల్గొండ ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నల్గొండ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి ఇదివరకే 2200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,ఘాట్ రోడ్డు ,సిసి రోడ్లు వేయిస్తున్నారని, అంతేకాక మంత్రి సొంత నిధులను వెచ్చించి విద్య, వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డిప్యూటీ మేయర్ పదవినిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర లు నూతన మేయర్ బుర్రి చైతన్య రెడ్డి ,డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్, నూతన కార్పొరేటర్ లందరికీ పుష్పగుచ్ఛాలు అందించి శాలువా మొమెంటులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు .

## నారా భువనేశ్వరి టీమ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

* **ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా మెమోరియల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందన్న సీఎం చంద్రబాబు**
* **ట్రస్ట్ 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు**
* **తలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారులకు నిరంతర సేవలు అందించడంలో ట్రస్ట్ కృషి అసామాన్యమని ప్రశంస**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఎన్టీఆర్ ట్రస్ట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అధికారం అంటే పేదల సేవ అనే భావనతో ప్రజా సేవకు నిజమైన అర్థాన్ని ఇచ్చిన ఎన్టీఆర్ గారి బాటలో ట్రస్ట్ సేవలు కొనసాగిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. విద్య, వైద్యం, రక్తదానం, విపత్తుల్లో సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ట్రస్ట్ సమాజంలో తిరుగులేని ముద్ర వేసిందన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారులకు నిరంతర సేవలు అందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చేస్తున్న కృషి అసామాన్యమని ప్రశంసించారు. అలాగే మహిళా సాధికారత, జీవనోపాధి కల్పనలోనూ ట్రస్ట్ కీలక సేవలు అందిస్తోందని తెలిపారు. ట్రస్ట్ సేవలను మరింత విస్తరిస్తూ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, వారి బృందాన్ని చంద్రబాబు అభినందించారు. ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఇలాగే కొనసాగుతూ కోట్ల మందికి అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# వనపర్తి జిల్లాలో ఐదు పురపాలక సంఘాల్లో కొత్త పాలక వర్గాల ఏర్పాటు

* **ప్రత్యేక అధికారుల సమక్షంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక**
* **ప్రమాణ స్వీకారం చేసిన నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ లు, వైస్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు**



**పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న శ్రీనివాస్ గౌడ్, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి, అదనపు కలెక్టరు కీమ్యా నాయక్**

ప్రజాస్ఫూర్తి ప్రతినిధి, వనపర్తి జిల్లా. : వనపర్తి జిల్లాలో ఫిబ్రవరి 11న నిర్వహించిన 2వ సాధారణ పురపాలక ఎన్నికల అనంతరం వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత పురపాలక సంఘాల్లో కొత్త కార్యవర్గాల ఏర్పాటు ప్రక్రియ సోమవారంతో పూర్తైంది. సోమవారం ఆయా పురపాలక సంఘాల కార్యాలయాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల పరోక్షంగా నిర్వహించారు. వనపర్తి మున్సిపాలిటీ లో ఆర్డీవో సుబ్రహ్మణ్యం ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో 33వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మిడిదొడ్డి మాధవి చైర్‌పర్సన్‌గా, 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గురకొండ మధుసూదన్ గౌడ్ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

**పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్**

పెబ్బేరు మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ అక్కి శ్రీనివాస్ గౌడ్ చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ సుమిత్ర పరమయ్యగారి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

* **కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ గా అరుణ పోతులపల్లి**

కొత్తకోట మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ అరుణ పోతుల పల్లి చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ పి పల్లవి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గా నాగమణి

ఆత్మకూరు మున్సిపాలిటీలో డి ఎల్ పి ఓ రఘునాథ్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ జీ నాగమణి చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

* **అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ గా జింక సువర్ణ**

అమరచింత మున్సిపాలిటీలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ జింక సువర్ణ, చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ జి రాధ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహసిల్దార్లు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ చంద్రబాబును ఆత్మీయంగా పలకరించిన బిల్ గేట్స్

* **అమరావతి పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం**
* **ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ప్రశంసలు**
* **స్వర్ణాంధ్ర విజన్ 2047పై ప్రజెంటేషన్.. కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ**
* **1997 నాటి తమ స్నేహాన్ని హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఏర్పాటును గుర్తు చేసుకున్న వైనం**



"హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు. ఇద్దరు పాత మిత్రుల కలయికతో అమరావతి సచివాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యంపై చర్చించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు.

* **టెక్నాలజీతో పాలనపై బిల్ గేట్స్ ప్రశంసలు**

సమావేశానికి ముందు సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. పాలనలో టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్ వంటి వినూత్న విధానాల ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు ఆయనకు వివరించారు. ముఖ్యంగా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులను భద్రపరచడం, ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉన్నాయని బిల్ గేట్స్ ప్రశంసించారు. తమ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లా కుప్పంలో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకుని, "దట్స్ నైస్" అంటూ అభినందించారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మెరుగుపరుస్తున్నామని సీఎం చెప్పగా, "గ్రేట్" అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికలో 30 శాతం పచ్చదనం, జల వనరులకు కేటాయించడం బాగుందని, ఇది "గ్రేట్ వర్క్" అని కొనియాడారు.

* **స్వర్ణాంధ్ర విజన్ 2047.. వ్యూహాత్మక భాగస్వామ్యం**

అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర విజన్ 2047'పై బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసినప్పటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆయన సహకారంతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. "నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వ్యవసాయం, ప్రజారోగ్యం, టెక్నాలజీ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు వంటి నగరాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. బిల్ గేట్స్ పర్యటన చారిత్రాత్మకమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని సీఎం అన్నారు.

# జులై కల్లా రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'





వైద్యరంగంలో తెచ్చిన మార్పులు సాధించిన ఫలితాలను బిల్ గేట్స్‌కు చెప్పామని, హై లెవెల్ ఎక్స్‌పర్ట్ అడ్వైజరీ గ్రూప్ ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి లో బిల్ గేట్స్ తో సమావేశమైన ఆయన రాష్ట్రాభివృద్ధిని వివరించారు. డబ్ల్యుహెచ్‌వో, అశోకా యూనివర్సిటీ సహకారంతో నేషనల్ హెల్త్ ఏఐ స్ట్రాటజీ వర్క్‌షాప్ నిర్వహించామని చంద్రబాబు పేర్కొన్నారు. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్, ఏబీడీఎం (ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్) అమలు సహా తక్కువ ఖర్చుకే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో 71 లక్షల మందికి 41 పరీక్షల ద్వారా స్క్రీనింగ్ పూర్తి చేశామని బిల్ గేట్స్‌కు చంద్రబాబు తెలిపారు.

**సమగ్ర ఆరోగ్య వేదికగా "సంజీవని'**

''సంజీవని' కార్యక్రమాన్ని సమగ్ర ఆరోగ్య వేదికగా తీర్చిదిద్దుతున్నాం. కుప్పంలో ఇప్పటికే సంజీవని పైలట్ ప్రాజెక్టు చేపట్టగా, విజయవంతమైంది. 2.9 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయగా, 109 ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాం. రాష్ట్రంలోని 5.2 కోట్ల ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జూలై 2026 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు చేస్తాం. ప్రతి ఒక్కరికి ఏఐ డాక్టర్‌ను ఇవ్వాలనేది రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. టీబీ రోగులకు పోషకాహారం అందిస్తున్నాం, ఎన్టీఆర్ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో డీఎంఐడీసీ స్థాపించాం. ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టుగా 'అమరావతి స్కూల్ ఆఫ్ బయోడిజైన్' చేపట్టాం.'' అని బిల్ గేట్స్‌కు చంద్రబాబు చెప్పారు.

# అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

* **సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీ డ్రా నిర్వహించిన కేసు**
* **అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు**
* **పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది**



మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది. ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరపున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. పోలీసుల తరపున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ పూర్తయ్యేలోపు బీజేపీ పీఠం ఎక్కుతుంది... ఇది నా మాట!: ధర్మపురి

* నిజామాబాద్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తు పెట్టుకున్నాయన్న అర్వింద్
* మూడు పార్టీలు కలిసి బీజేపీని ఓడించాయని వ్యాఖ్య
* కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్న



నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి బీజేపీని ఓడించి కార్పొరేషన్ ను కైవసం చేసుకున్నాయని మండిపడ్డారు. స్వల్ప మెజార్టీతో తాము మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కోల్పోయామని చెప్పారు. ఈ మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ పూర్తి కాకముందే మేయర్ పీఠాన్ని బీజేపీ ఎక్కుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. “ఇది నా మాటగా చెబుతున్నాను. మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ ముగిసేలోపు సీన్ రివర్స్ చేసి చూపిస్తాం” అని అర్వింద్ అన్నారు. ఇక్కడికి అక్బరుద్దీన్ ఒవైసీ వచ్చి హిందువులను దూషించినా... ఆత్మాభిమానాన్ని చంపుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో కలిసిపోయాయని తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం, కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. ఈ పొత్తుల వెనుక ఆ రహస్యాలు దాగున్నాయని ఆరోపించారు. పోలీసులు కూడా రాజకీయ రంగుపులుముకుని బీఆర్ఎస్ కార్పొరేటర్‌ను ఎత్తుకెళ్లి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేలా చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కరీంనగర్‌లో మేయర్ ఓటింగ్‌కు దూరంగా ఉన్న బీఆర్ఎస్... నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “కరీంనగర్ మీదనే ఎందుకు ప్రేమ? నిజామాబాద్ మీద ఎందుకు లేదు?” అని ప్రశ్నించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డిలకు నార్కో పరీక్షలు చేస్తే నిజం బయటపడుతుందని అన్నారు.

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: కోమటిరెడ్డి

* నల్గొండ మేయర్, డిప్యూటీ మేయర్లకు కోమటిరెడ్డి అభినందనలు
* తన మనసు గర్వంతో నిండిపోయిందని వ్యాఖ్య
* ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తామన్న మంత్రి



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. “రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత” అని మంత్రి ప్రకటించారు. “నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం” అని పిలుపునిచ్చారు.

## పంజాగుట్టలో నగల దుకాణంలో రూ.1 కోటి విలువైన బంగారం చోరీ

* జోయ్ అలుక్కాస్ నగల దుకాణంలో బంగారం చోరీ
* అనుమానం రాకుండా రోజూ కొన్ని నగలు దొంగిలించిన ఉద్యోగి
* విలువైన ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించిన యాజమాన్యం




హైదరాబాద్‌లో ఒక బంగారం దుకాణంలో భారీ దోపిడీ జరిగింది. దుకాణంలో పని చేసే ఉద్యోగి రూ.1 కోటి విలువ చేసే ఆభరణాలను దొంగిలించాడు. ఎవరికీ అనుమానం రాకుండా రోజూ కొన్ని ఆభరణాలను దొంగిలించాడు. పంజాగుట్టలోని జోయ్ అలుక్కాస్ నగల దుకాణంలో పని చేసే ఉద్యోగి అజిత్ ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు వెల్లడైంది. విలువైన ఆభరణాలు కనిపించకపోవడంతో యాజమాన్యం పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించింది. ఆభరణాలను ఎత్తుకువెళ్లిన ఉద్యోగిని గుర్తించి యాజమాన్యం పిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడికి ఎవరైనా సహాయం చేశారా? లేక అతడు సొంతంగా చేశాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## జనగణన–2027 సన్నాహాలు వేగవంతం



డిజిటల్ విధానంలో జనగణన 2027 నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏ మురికివాడ, మారుమూల ప్రాంతాలలో కూడా జనగణన నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సూచించారు. మొత్తం ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేలా సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సచివాలయంలో రాష్ట్ర స్థాయి సెన్సస్ సమన్వయ కమిటీ (ఎస్ఎల్‌సీసీసీ) సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి సంసిద్ధతలో భాగంగా కార్యాచరణ ప్రణాళిక గురించి అవగాహన కల్పించడానికి త్వరలో జిల్లా కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. అన్ని విభాగాలు పూర్తి సహకారాన్ని అందించాలని తెలిపారు. ఈ ప్రక్రియకు అవసరమైన ఉద్యోగుల సంఖ్య తాత్కాలిక అంచనాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 2027 జనాభా గణన మైలురాయిని సూచిస్తుందని, మొత్తం ప్రక్రియ డిజిటల్‌గా నిర్వహించబడుతుందని జనాభా గణన డైరెక్టర్ భారతి హోళికేరి కమిటీకి తెలియజేశారు. మొదటి దశలో సుమారు 90వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది గణనదారులుగా, పర్యవేక్షకులుగా నియమిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి నదీమ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి పిఆర్ ఆర్డి ఎన్ శ్రీధర్, ఆరోగ్య ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, ప్రధాన కార్యదర్శి రెవెన్యూ లోకేష్ కుమార్, కార్యదర్శి జిఎడి ఇ శ్రీధర్, కార్యదర్శి ఎంఎయుడి టి కె శ్రీదేవి పాల్గొన్నారు.

## నుమాయిష్ 2026లో టీజీపీసీబీ స్టాల్ కు బెస్ట్ అవార్డు



రాష్ట్రంలో వెలువడుతున్న కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అందుకు కారణాలు, పీసీబీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను నిర్వహించినందుకు నుమయిష్ లో టీజీపీసీబీ స్టాల్ కు బెస్ట్ అవార్డు దక్కింది. స్టాల్ లో మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు, పరిశ్రమల వల్ల కలిగే జల కాలుష్యం, శబ్ద కాలుష్యం, ఈవ్యర్థాల (ఈవేస్ట్) నిర్వహణ, కాలుష్యం వలన పర్యవరణానికి కలిగే హాని పై సమాచారం అందించారు. వివిధ రకాల పోస్టర్లు ప్రదర్శనల ద్వారా కాలుష్యానికి కారణాలు, దుష్పరిణామాలు మరియు నియంత్రణ చర్యలపై సందర్శకులకు అవగాహన కల్పించారు. స్టాల్ నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చినందుకునుగాను బెస్ట్ అవార్డు వచ్చిందని పీసీబీ అధికారులు తెలిపారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన మాజీ ఎమ్మెల్యే కుమారుడు, కోడలు

* తెలంగాణ జాగృతిలో చేరిన కావేటి సమ్మయ్య కుమారుడు
* శాలువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించిన కవిత
* కొమురంభీమ్ జిల్లాలో బలం చేకూరిందన్న కవిత



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత కావేటి సమ్మయ్య కుమారుడు కావేటి మనోహర్ కుమార్ తెలంగాణ జాగృతిలో చేరారు. తన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లోని కవిత నివాసంలో మనోహర్ కుమార్ దంపతులు తెలంగాణ జాగృతిలో చేరారు. వారికి శాలువా కప్పి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కావేటి సమ్మయ్య కుటుంబం తెలంగాణ పట్ల ఎంతో నిబద్ధత కలిగిన కుటుంబమని అన్నారు. కావేటి మనోహర్, సబిత దంపతుల రాకతో తెలంగాణ జాగృతికి కొమురంభీమ్ జిల్లాలో మరింత బలం చేకూరిందని అన్నారు. జాగృతి సంస్థ చేపట్టే సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలలో వీరు క్రియాశీలక పాత్ర పోషిస్తారని కవిత తెలిపారు. కావేటి సమ్మయ్య 2007లో బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) పార్టీలో చేరారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో, 2011 ఉప ఎన్నికల్లో సమ్మయ్య బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్ తనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత కొన్నాళ్లకు బీఆర్ఎస్‌లోకి తిరిగి వచ్చారు. 2020లో కావేటి సమ్మయ్య మృతి చెందారు.

## 78 ఏళ్ల పరుగుల రాణి... రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు

* నెల్లూరు జిల్లా కావలికి చెందిన 78 ఏళ్ల అథ్లెట్ రామసుబ్బమ్మపై సజ్జనార్ ప్రశంసలు
* వివిధ పోటీల్లో ఇప్పటికే 12 బంగారు పతకాలు సాధించిన వృద్ధురాలు
* ఆమె సంకల్పం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడిన హైదరాబాద్ సీపీ
* చెడు వ్యసనాలకు బానిసవుతున్న యువతకు చురకలు అంటించిన సజ్జనార్



78 ఏళ్ల వయసులోనూ పరుగుల పోటీల్లో రాణిస్తూ పతకాలు సాధిస్తున్న ఓ వృద్ధురాలిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసల వర్షం కురిపించారు. పట్టుదలకు వయసు అడ్డంకి కాదని నిరూపిస్తున్న ఆమె, నేటి యువతకు గొప్ప స్ఫూర్తి అని ఆయన కొనియాడారు. ‘రాకింగ్ రామసుబ్బమ్మ’ అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనం క్లిప్పింగ్ ను కూడా సజ్జనార్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన 78 ఏళ్ల రామసుబ్బమ్మ, గతంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేశారు. ప్రస్తుతం ఇళ్లలో పనులు చేసుకుంటూనే అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు. ట్రాక్‌పై చిరుతలా పరుగెడుతూ ఇప్పటివరకు 12 బంగారు పతకాలను గెలుచుకున్నారు. త్వరలో అంతర్జాతీయ వేదికపై దేశం తరపున పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రామసుబ్బమ్మ సంకల్ప బలాన్ని ప్రస్తావిస్తూ సజ్జనార్ ఓ సందేశాన్ని విడుదల చేశారు. “వార్ధక్యం శరీరానికే కానీ, సంకల్పానికి కాదు” అని రామసుబ్బమ్మను చూస్తే అనిపిస్తుందని అన్నారు. 78 ఏళ్ల వయసులో ఆమె పతకాల వేటలో ఉంటే, కొందరు యువత చిన్న వయసులోనే బద్ధకానికి బానిసలై, స్మార్ట్‌ఫోన్ల మాయలో పడి భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మద్యం వంటి వ్యసనాల్లో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు హితవు పలికారు. రామసుబ్బమ్మ అడుగుజాడల్లో నడిచి, శ్రమను నమ్ముకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. “సలాం రామసుబ్బమ్మ గారు, మీ పట్టుదలే అందరికీ స్ఫూర్తిదాయకం” అంటూ ఆయన తన సందేశాన్ని ముగించారు.

## అంతర్జాతీయ సదస్సును ప్రారంభించనున్న CM రేవంత్

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరగబోయే బయోఏషియా 2026 సదస్సు ఈ నెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనుంది. ఈ ప్రపంచ స్థాయి సదస్సు ప్రధానంగా ‘టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు’ ఇతివృత్తంగా నిర్వహిస్తున్నారు. టెక్‌బయో ఇన్నోవేషన్స్‌లో దేశం గ్లోబల్ హబ్‌గా మారుతున్న తరుణంలో, అధునాతన సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో లైఫ్ సైన్సెస్ రంగంలో భవిష్యత్తు ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలపై ఈ సదస్సు చర్చించనుంది.

### వివిధ దేశాల ప్రతినిధులు హాజరు

లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏర్పాటు చేసే అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. అనంతరం బయోఏషియా సదస్సును ప్రారంభించి ప్రసంగిస్తారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, శాస్త్రవేత్తలు, బయో సైన్సెస్ రంగంలో నిష్ణాతులు ఆయా అంశాలపై ప్రసంగించనున్నారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, అమెరికాకు చెందిన ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ కీలకోపన్యాసం చేయనున్నారు. సైన్స్, సాఫ్ట్‌వేర్ అండ్ సప్లయ్, నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్, ఫార్మా, బయోటెక్ భవిష్యత్తు, ఏఐ, ఆర్ అండ్ డీ (డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్), గ్లోబల్ ఇంపాక్ట్, తెలంగాణ రైజింగ్ 2047 - వరల్డ్‌క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్ వంటి కీలక అంశాలపై జరిగే చర్చల్లో వివిధ దేశాల నుంచి హాజరైన ప్రతినిధులు పాల్గొంటారు.



## దేశంలోనే అగ్రగామిగా పవన్ కల్యాణ్ శాఖ.. ఎమ్మెల్సీ నాగబాబు ఫుల్ హ్యాపీ

* దేశంలోనే అగ్రగామిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ



ప్రధాని నరేంద్ర మోదీ అండదండలతో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రవేశ పెట్టిన వ్యవసాయ బడ్జెట్ హర్షణీయమని ఎమ్మెల్సీ నాగబాబుఅన్నారు. కూటమి ప్రభుత్వం లక్ష్యాలు, సంక్షేమం, అభివృద్ధికి అస్త్రంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర రెవెన్యూ లోటు క్రమంగా తగ్గిస్తూ మెరుగైన ఫలితాలు సాధించడం చూస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం మూలధన వ్యయం కేటాయింపులు గణనీయంగా పెంచిందన్నారు. మూలధనం వ్యయం పెంచడం ద్వారా మెరుగైన భవిష్యత్తును అంచనా వేయవచ్చని చెప్పారు. ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యం కొనదు అనే భావన గత పాలకులపై ఉంటే, పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్న నమ్మకాన్ని రైతుల్లో తీసుకు వచ్చామని పేర్కొన్నారు. ‘‘పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ దేశంలోనే అగ్రగామిగా పని చేస్తోంది. గ్రామాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేయిస్తున్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు కేటాయించిన 22,942 కోట్ల రూపాయలతో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులను ముందుకు తీసుకు వెళ్ళవచ్చు. అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖలకు 714 కోట్లు కేటాయించడం ద్వారా 50 శాతం గ్రీన్ కవర్ లాంటి ప్రాజెక్టులకు ఊతం ఇస్తుంది. పోలవరం ఇతర పెండింగ్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం, రైతు సంక్షేమం, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కీలకంగా నిలుస్తున్న వ్యవసాయ శాఖకు మునుపెన్నడూ చూడని బడ్జెట్ కేటాయింపులు జరగడం అన్నదాత పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధను చాటి చెప్పింది. ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి వైభవం తీసుకు వచ్చేలా, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలను అందిపుచ్చుకునేలా భవిష్యత్తు తరాలకు అవకాశాల గనిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ పవన్ కళ్యాణ్ విజన్ అనుసరిద్దాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడదామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు.

## నిజామాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్‌కుమార్ రెడ్డి



నిజామాబాద్: నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

# పరీక్షలు..ఎలా సిద్ధం కావాలి?

**మరి కొద్ది రోజుల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. దీంతో విద్యార్థుల్లో కొంత ఒత్తిడీ, ఆందోళన సహజమే. ఇవి పరిమితి మించితే మాత్రం ఇబ్బందే. సన్నద్ధత ఎంత బాగున్నప్పటికీ సరైన జవాబులు రాస్తేనే మెరుగైన ఫలితాలు పొందగలరు. ఇందుకోసం కొన్ని మెలకువలు పాటించాలి.**



పరీక్షలు ఒక విషయం పట్ల మనకి ఉన్న అవగాహనను కొలిచేవి. అందులోని జ్ఞానాన్ని లేదా ఆ జ్ఞానాన్ని ఉపయోగించి సమస్యని పరిష్కరించడానికి వాడే నైపుణ్యాన్ని కొలుస్తారు. ఈ కొలవడం మొదలైనప్పుడు కొంత ఆందోళన సహజం. ఉత్తీర్ణత సాధిస్తానా, మంచి మార్కులు వస్తాయా, ఆశించిన గ్రేడు దక్కుతుందా, ఇంట్లో వాళ్లు కోరినన్ని మార్కులు వస్తాయా.. ఇలా చాలా ఆలోచనలతో ముందుగా భయం, దాంతో ఏకాగ్రత తగ్గిపోవడం, నిద్ర సరిగా పట్టకపోవడం, మొత్తానికి పరీక్ష రోజు అనుకున్నట్లుగా ప్రతిభ చూపలేకపోవడం జరుగుతుంది. ఇదంతా చాలా సాధారణమే. వీటికి తెలివైన, బాగా కష్టపడి చదివే విద్యార్థులూ అతీతం కాదు. ఏదైనా ఒక విషయంలో ప్రతిభ చూపించాలంటే దాని పట్ల అసలు కంగారు లేకపోయినా, లేదా అది బాగా ఎక్కువైనా ఫలితం తారుమారు అవుతుంది. అందువల్ల పరీక్షల పట్ల కొంత కంగారు ఉండాలి కానీ భయం అవసరం లేదు.

**సమయ పాలన**

మనం చాలాసార్లు వినుంటాం.. ర్యాంకర్లు రోజుకి 14-18 గంటలు చదువుతారని. అంతసేపు చదివినవన్నీ మెదడు గుర్తుపెట్టుకోలేదు. అకడమిక్ పరీక్షలు, ప్రవేశ పరీక్షలు, పోటీ పరీక్షలు.. ఇంకా ఏవైనా కావొచ్చు.. రోజుకి 8-9 గంటలు చదివితే సరిపోతుంది. అంతకు మించి చదివినా మెదడు గుర్తుంచుకోలేదు. ప్రతి గంట లేదా గంటన్నరకు పది నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. ఈ సమయంలో నీళ్లు తాగటం, అటూ ఇటూ తిరగడం, దూరంలో ఉన్నవి చూడటం లాంటివి చేయాలి. దీంతో మెదడుకీ, కళ్లకూ విశ్రాంతి ఇచ్చినట్లవుతుంది. అంతేకానీ మొబైల్ లేదా టీవీ చూడటం వల్ల అవి విశ్రాంతి పొందలేవు. ఈ 8-9 గంటలూ ఒకేసారి కాకుండా, మూడు నాలుగు విడతల్లో చదువుకోవడం వల్ల మెదడు ఆ అంశాలను గుర్తుంచుకోవడానికి వీలవుతుంది.

**నిద్ర**

నిద్ర తగ్గిస్తే ఎక్కువ సమయం చదవడానికి వీలవుతుందనుకోవడం పెద్ద పొరపాటు. మనం చదివేది వర్కింగ్ మెమరీ నుంచి పర్మనెంట్ మెమరీలోకి వెళ్లడానికి నిద్రతోనే సాధ్యం. సరైన నిద్ర లేకపోతే నేర్చుకున్నది గుర్తుకురాదు. అలాగే పరీక్షల్లో ప్రశ్నలను అర్థం చేసుకునే వేగం తగ్గుతుంది. జవాబులు సరిగా రాయలేము. అందువల్ల రోజుకు 6-8 గంటల నిద్ర అవసరం. కుదిరితే మధ్యాహ్నం పూట 30 నిమిషాలు కునుకు తీయడం మెదడుని ఉత్తేజం చేస్తుంది.

**వ్యాయామం**

పరీక్షల కోసం ఆటలన్నీ ఆపేస్తాం. అలా చేయడమూ మంచి పద్ధతి కాదు. ప్రతి రోజూ 30-60 నిమిషాలు కొంచెం అలిసేలా ఏదో ఒక ఆట ఆడటం లేదా నడక, పరుగు లాంటివి మంచిది. స్నేహితులతో ఆడితే ఇంకా లాభాలున్నాయి. వాళ్లతో కలిసి పరీక్షల కోసం సన్నద్ధం అయ్యే కబుర్లు చెప్పుకోవడం, చర్చించడం చేసుకోవచ్చు. వారితో ఆటలూ, మాటలూ మనసుని ఎంతో ఉల్లాసపరిచి, చదివేందుకు కొత్త ఉత్సాహాన్నిస్తాయి.

**ఆహారం**

పరీక్షల సమయంలో జంక్‌ఫుడ్, అధిక చక్కెరను పక్కన పెట్టాలి. వాటితో మెదడు చురుకుగా ఉండదు. ఆహారం మితంగా తీసుకోవాలి. అధికంగా తింటే మెదడుకి రక్తప్రసరణ తగ్గి మత్తు వస్తుంది. ఆహారాన్ని మూడు లేదా నాలుగు గంటలకొకసారి తీసుకోవాలి. సులభంగా తినగలిగే పండ్లు అరటి, జామ, యాపిల్, బొప్పాయిలతో పాటు బాదాం, పిస్తా, జీడిపప్పు మొదలైనవి మెదడుకి మంచి శక్తినివ్వటమే కాకుండా ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. అలాగే పాలు, గుడ్లూ తీసుకోవచ్చు. టీ, కాఫీ అలవాటు ఉన్నట్లయితే వాటిని పరిమితం చేసుకోవాలి. శక్తినిచ్చే పానీయాల జోలికి వెళ్లొద్దు. అవి ఆందోళనని రెట్టింపు చేస్తాయి.


**చదివే పద్ధతి**

* ప్రశ్నజవాబు రూపంలో వద్దు. ముందు పాఠ్యాంశాల వారీ పూర్తిగా చదవాలి. దీంతో పాఠాన్ని అర్థం చేసుకోవడం వీలవుతుంది. ప్రశ్న ఏ విధంగా అడిగినా తడబాటు లేకుండా సమాధానం రాయగలరు. అందుకే పాఠాలు చదివిన తర్వాతే ప్రశ్నలుసమాధానాలు సాధన చేయాలి. ఇలా పాఠ్యపుస్తకం మొత్తం చదవడం వల్ల ప్రశ్న, సమాధానం పూర్వాపరాలు బాగా తెలుస్తాయి. గుర్తుంచుకోవడం సులువవుతుంది.
* సమ ఉజ్జీలైన నేస్తాలతో చదవటం వల్ల సులువుగా, వేగంగా నేర్చుకోవచ్చు. అలాగే సందేహ నివృత్తీ సులభమవుతుంది.
* మాదిరి ప్రశ్నాపత్రాలు రాయాలి. ఒక ప్రశ్నాపత్రం తీసుకుని పరీక్ష నిర్ణీత సమయం పెట్టుకుని ఎలాంటి అంతరాయం లేకుండా రాయాలి. దీంతో పరీక్ష రాయటానికి కావల్సిన సమయం, మనం రాసే వేగం మొదలైన వాటి పట్ల కచ్చితమైన అంచనా వస్తుంది. పరీక్షల్లో సమయ పాలనకు ఇబ్బంది ఉండదు. ఈ మాదిరి ప్రశ్నాపత్రాలు రాసే టప్పుడు మార్కులు కాకుండా సాధనే మొదటి లక్ష్యం కావాలి.
* పరీక్షల సన్నద్ధత కోసం ప్రణాళిక రూపొందించుకుని చదవాలి. దీన్ని కొంత వెసులుబాటుతో రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కొన్ని చదవటం ఆలస్యం అయినా వాటిని కవర్ చేసేందుకు అదనపు సమయం ఉంటుంది.
* చేతిరాత అర్థమయ్యేలా ఉండాలి. పదాలు, వాక్యాల మధ్య అవసరమైన దూరం పాటిస్తే మూల్యాంకనం చేసేవాళ్లు మీ సమాధానాలు సులువుగా చదవడానికి వీలవుతుంది.
* కొందరు పొద్దున్నే లేచి బాగా చదవగలరు, మరి కొంత మంది సాయంత్రాలు, ఇంకొందరు రాత్రిళ్లు. కాబట్టి ఒకరిని చూసి ఇంకొకరు ఆ పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం లేదు. కానీ తగినంత నిద్ర మాత్రం ముఖ్యం.
* పరీక్షల కోసం కొత్త పుస్తకాలను ఈ దశలో ప్రయత్నించవద్దు. ఇప్పటివరకూ మీరు రాసుకున్న నోట్సు, పాఠాల్లోని ముఖ్యాంశాలనే మళ్లీ చదవండి.
* విశ్రాంతి తీసుకునేందుకు సంగీతం, ఆటలు, కాసేపు టీవీ పనికొస్తాయి. మొబైల్ వాడకం, అలాగే సామాజిక మాధ్యమాల్లో చిన్న చిన్న వీడియోలు చూడటం ఏకాగ్రతని దెబ్బతీస్తాయి.
* పరీక్షలంటే ఆందోళన, భయం ఉన్నవాళ్లు స్కూల్ కౌన్సెలర్లు లేదా మానసిక నిపుణులను కలిసి సలహా తీసుకోవాలి.


పరీక్షలు మన ప్రతిభని ఒకానొక సమయంలో కొన్ని ప్రశ్నలతో కొలిచేవే తప్ప అవి జీవితాన్ని పూర్తిగా అంచనా వేసేవి కాదు. ఒక్క పరీక్ష మన భవిష్యత్తుని నిర్ణయించలేదు. అవి మన జీవితంలో ఒక చిన్న భాగమే. వాటిలో విజయమే.. మన వ్యక్తిత్వం, ఉనికి కాదు. తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని గమనించాలి.

# కళ తెచ్చే కాంతులివి..!


ఇల్లు కట్టుకోవడం అంటే నాలుగు గోడలు ఓ తలుపు ఉంటే చాలు అనుకునే రోజులు కావివి. గది చిన్నదే అయినా... దాని ఇంటీరియర్ అదిరిపోవాలని కోరుకుంటున్నారు. వినియోగదారుల అభిరుచి తెలుసుకున్న ఇంటీరియర్ డిజైనర్లు వాళ్లని మెప్పించేందుకు కొత్త ప్రయోగాలెన్నో చేస్తున్నారు. ముఖ్యంగా సీలింగ్స్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. అందులోనూ సాఫ్ట్ కోవ్ లైటింగ్‌తో ఫాల్స్ సీలింగ్, ఉడెన్ ప్యానెల్, మినిమల్ పీఓపీ, బ్యాక్‌లిట్, లేయర్డ్ సీలింగ్ వంటి మోడళ్లకే ఓటేస్తున్నారు. ఎందుకంటే బెడ్‌రూమ్ పైకప్పు ఎత్తు తక్కువగా ఉన్నా, బడ్జెట్‌లో హుందాగా అలంకరించుకోవాలన్నా ఇవి చక్కని ఎంపిక. అంతేకాదు, ముదురు రంగుల్ని కాకుండా గోధుమ, బూడిద వర్ణంతోపాటు మరెన్నో లేత రంగులకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. సింగిల్ లేయర్ పెయింటింగ్స్‌తో కాంతి తక్కువ ఇచ్చే లైట్లను అమర్చుకుంటే... ట్రెండీ లుక్‌తో గదికి పాజిటివ్ వైబ్ వచ్చేస్తుంది. ఇవి మనసుకి ప్రశాంతతను ఇవ్వడమే కాదు... హాయిగా నిద్రపట్టేలా చేస్తున్నాయట. అంతేనా, ఇవి గదిని విశాలంగా కనిపించేలా చేస్తుండటంతో అందరూ వీటిపై మనసు పారేసుకుంటున్నారు. మీకూ నచ్చాయా?














# ద్రాక్షని శుభ్రం చేస్తున్నారా?



**ఈ సీజన్లో వచ్చే ద్రాక్షపండ్లంటే పిల్లల నుంచి పెద్దలవరకూ అందరికీ ఇష్టమే. కానీ సమస్యల్లా వాటిపైన పిచికారీ చేసే రసాయన క్రిమిసంహారకాలతోనే. అందుకే వాటిని తినేముందు తప్పనిసరిగా శుభ్రం చేసుకోవాలి.**



ముందుగా ఒక పాత్రలోకి తీసుకుని పండ్లను గుత్తుల నుంచి విడదీసి... చేతులతో శుభ్రంగా కడగండి. దీనివల్ల వాటిపైన ఉండే దుమ్మూధూళీ, పొరగా ఏర్పడ్డ కొన్ని రసాయనాలు పోతాయి. రెండో దశలో వంట సోడాను తీసుకోండి. లీటరు నీటిలో టీ స్పూను వంట సోడాను కలిపి, అందులో పండ్లని పావుగంటసేపు ఉంచండి. క్రిమి సంహారకాలను శుభ్రపరచడంలో ఇది మెరుగ్గా పనిచేస్తుంది. ఆపై ద్రాక్షని మంచినీటితో కడగండి. బేకింగ్ సోడాకు ఉన్న ఆల్కలైన్ స్వభావం రసాయనాలను తొలగిస్తుంది. ఇప్పుడు వినెగర్ తీసుకోండి. ఇది పండ్లపై ఉండే రసాయనాలతోపాటు బ్యాక్టీరియా వంటి సూక్ష్మ జీవుల్నీ శుభ్రపరుస్తుంది. మూడు వాటాల నీటికి, ఒక వాటా వినెగర్‌ని కలపండి. ఆ నీటిలో ద్రాక్షపండ్లను 5-10 నిమిషాలు ఉంచండి. తర్వాత మంచి నీటితో శుభ్రం చేస్తే సరి. బేకింగ్ సోడా, వెనిగర్ లేకున్నా రాళ్ల ఉప్పుతోనూ ద్రాక్ష పండ్లను శుభ్రం చేయొచ్చు. కడిగాక వాటిని క్లాత్‌తో తుడిచి తింటే సరి.

MOVIE TIME

# 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్‌ల పెళ్లి


## మార్చి4న హైదరాబాద్‌లో రిసెప్షన్ అంటూ ప్రచారం



**టాకీస్:** టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ- హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక్ అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్‌పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్థమవుతుంది. రష్మిక - విజయ్‌లతో కలిసి పని చేసిన దర్శకులు, టెక్నీషియన్లు, సన్నిహితులు కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, స్టార్ హీరోలు హాజరవుతారనే అంచనాలు ఉన్నాయి.

## వాలెంటైన్స్ వీకెండ్ బాక్సాఫీస్‌లో

# 'కపుల్ ఫ్రెండ్లీ' జోరు?



**టాకీస్:** వాలెంటైన్స్ డే వీకెండ్ సందర్భంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మూడు సినిమాలు విడుదల కాగా, అందులో ప్రేమకథా చిత్రం కపుల్ ఫ్రెండ్లీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అదే సమయంలో విడుదలైన 'ఫంకీ', సీతా పయనం సినిమాలు మిక్స్ టాక్‌ను సొంతం చేసుకున్నప్పటికీ, 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రం యువతను, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకర్షిస్తూ మంచి కలెక్షన్లను రాబడుతోంది. ఈ చిత్రంలో యువ హీరో సంతోష్ శోభన్, మిస్ ఇండియా ఫైనలిస్ట్‌గా గుర్తింపు పొందిన మానస వారణాసి జంటగా నటించారు. తమిళ దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం యూత్‌కు కనెక్ట్ కావడంతో సోషల్ మీడియాలో కూడా మంచి బజ్‌ను క్రియేట్ చేస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ బ్యానర్‌తో కలిసి నిర్మాత ధీరజ్ మొగిలినేని ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ధీరజ్ మొగిలినేని ఆసక్తికర ప్రకటన చేశారు. 'కపుల్ ఫ్రెండ్లీ'లో కనిపించిన సంతోష్ శోభన్ ? మానస వారణాసి జోడీతో మరో లవ్ స్టోరీ సినిమాను తెరకెక్కించనున్నట్లు తెలిపారు. ఈ కొత్త చిత్రాన్ని వచ్చే ఏడాది వాలెంటైన్స్ సందర్భంగా విడుదల చేయాలనే ప్లాన్‌లో ఉన్నామని వెల్లడించారు. అయితే ఈ కొత్త ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించేది ఎవరు అన్న విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. మరోసారి యూవీ క్రియేషన్స్‌తో కలిసి తానే ఈ సినిమాను నిర్మిస్తానని స్పష్టం చేశారు.

# నేను ఇండియాలోనే ఉండాలని అనుకుంటున్నా..

## తాప్సీ సెటైరికల్ కామెంట్స్





టాకీస్: సౌత్ నుంచి బాలీవుడ్ వరకు వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి తాప్సీ పన్ను మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2010లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఝుమ్మంది నాదం సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఆమె, 'మిస్టర్ పర్ఫెక్ట్', 'వీర', 'మొగుడు', 'దరువు', 'షాడో', 'గుండెల్లో గోదారి' వంటి చిత్రాల్లో నటించారు. అయితే తెలుగులో ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోవడంతో బాలీవుడ్‌పై దృష్టి సారించారు. హిందీ చిత్రసీమలో మాత్రం తాప్సీ తన కెరీర్‌ను పూర్తిగా మలుచుకున్నారు. గ్లామర్ పాత్రలకు భిన్నంగా కథా ప్రాధాన్యత గల పాత్రలను ఎంచుకుంటూ నటనతో ప్రత్యేక గుర్తింపు పొందారు.

ముఖ్యంగా పింక్, నామ్ శభాన, థప్పడ్, ముల్క్ వంటి సినిమాలతో ఆమె నటిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను ఎంచుకోవడం ఆమె ప్రత్యేకతగా మారింది. ఇటీవల ఓ ప్రముఖ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాపిడ్ ఫైర్ రౌండ్‌లో "మీకు ఇష్టమైన రాజకీయ నాయకుడు ఎవరు? నరేంద్ర మోదీనా? లేక రాహుల్ గాంధీనా?" అనే ప్రశ్న ఎదురవ్వగా తాప్సీ నవ్వుతూ మోదీ ఫోటో వైపు చేతులు జోడించి నమస్కారం చేశారు. వెంటనే "నాకు ఇంకా ఈ దేశంలోనే ఉ ఒడాలని ఉంది" అంటూ చమత్కారంగా సమాధానం ఇచ్చారు.

ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు ఆమె చమత్కారాన్ని మెచ్చుకుంటూ స్మార్ట్‌గా హ్యాండిల్ చేసిందని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఈ వ్యాఖ్యలను రాజకీయ కోణంలో విశ్లేషిస్తూ ట్రోలింగ్‌కు దిగుతున్నారు. అభిమానులు మాత్రం తాప్సీ ఎప్పటిలాగే బోల్డ్‌గా మాట్లాడిందని ఆమెకు మద్దతు ఇస్తున్నారు. ఇక గతంలో కూడా తాప్సీ టాలీవుడ్‌పై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో హీరోయిన్‌లకు సరైన ప్రాధాన్యం ఉండదని, మహిళా పాత్రలకు కథలో బలం తక్కువగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తాజాగా "నేను ఇండియాలోనే ఉ ఒడాలనుకుంటున్నా" అన్న ఒక్క మాటతో మళ్లీ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చారు. ఆమె కామెంట్స్‌పై ఇంకా చర్చ కొనసాగుతూనే ఉంది.

# మార్చిలో రానున్న ఉస్తాద్ భగత్ సింగ్




**టాకీస్:** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉ స్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఫౌజీ షూటింగ్‌లో

# ప్రభాస్‌కు గాయం




టాకీస్: ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక

# టైటిల్ వివాదాలు




**టాకీస్:** సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అ జబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన 'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ కందుకూరి నటించిన 'చాయ్ వాలా' సినిమాకు కూడా సెన్సార్ కష్టాలు తప్పలేదు. ఈ టైటిల్ వాడకూడదని బోర్డు పట్టుబట్టడంతో, చిత్ర యూనిట్ తమ వర్కింగ్ టైటిల్ అయిన 'నవాబ్ కేఫ్'ను ఖరారు చేసింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.